శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రెండు మున్సిపల్ కళాశాలలను ఏర్పాటుచేయటం సంతృప్తినిచ్చింది



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-విద్య** తాను కార్పోరేషన్ మేయర్‌గా ఉన్న సమయంలో రెండు మున్సిపల్ కళాశాలలను ప్రారంబించటం జరిగిందని, ఇది తనకెంతో సంసృత్తిపిని అందించిందని వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ , నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్దానిక విఆర్,పిఎన్ఎం మున్సిపల్ జూనియర్ కళాశాలల్లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డోక్కొ సీతమ్మ మద్యాహ్నా బోజన పధక ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని,నగర పాలక సంస్ద కమిషనర్ సూర్యతేజతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతు తమ హయాంలో ఏర్పడిన కళాశాలల్లో చదివిన వారు ఇప్పుడు ఉన్నత స్దాయిలో ఉన్నారని, ఆయా కళాశాలలకు నారాయణ విద్యాసంస్దల నుండి ఉచితంగా మెటీరియల్, అద్యాపకులు వచ్చేవారన్నారు. తిరిగి అదే విదానాన్ని ప్రారంబించాలని మంత్రి నారాయణను కోరటం జరిగింన్నారు. పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణ డోక్కొ సీతమ్మ పేరుతో విద్యార్దులకు మద్యాహ్నాం జోజనం పెట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం కష్టపడిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అనేక ఆర్దిక ఇబ్బందులతో కోట్టు మిటా్ల్డుతున్నా భావితరాలకోసం మద్యాహ్నా బోజనం ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. వారానికి ఐదు రోజులు గుడ్డు, చికీ ్కలు పెటడ్డం జరుగుతుందని, ప్రాంతాలవారీగా ఈ మెనూ మారటం జరుగుతుం దన్నారు. 1850 కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలలతోపాటూ ఉన్న ఏకైక కార్పోరే షన్ కళాశాలలో కూడా ఈ పధకం అమలుకు అనుమతులు తీసుకువచ్చిన కమిషనర్ అభినందనీయులని కోనియాడారు. మహిళల కోసం ప్రత్యేకంగా పిఎన్ఎం మహిళా స్కూలు ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అనంతరం విద్యార్దులకు బోజనాన్ని పంపినీచేశారు. తోలుత విద్యార్దినిలు అకక్డ సమస్యలను అజీజ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఈడీ హైపా, కళాశాల ఇన్‌చార్జ్‌రాజేంద్ర, జాఫర్, నన్నేసాహబ్, హరికృష్ణ,ఏడుకొండలు, శ్రీదేవి, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాల్లో వెలుగు లూయిస్ బ్రెయిలీ మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 4, ప్రభాతవార్త:** బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంఖ జరుపుకుం టారని, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్మరించుకున్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా సమీపంలోని పార్కులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ ఉపాధ్యాయుడు బ్రెయిలీ అని, ఈ లిపిని అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తారని వివరించారు.

## అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ఎక్సలెన్స్ అండ్ ఎక్సలెంట్ అవార్డులను కైవసం



**ముత్తుకూరు, జనవరి 4, ప్రభాతవార్త** గ్వాలియర్‌లో జరిగిన 38వ నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ – 2024 కన్వెన్షన్‌లో ఎక్సలెన్స్ మరియు ఎక్సలెంట్ అవార్డులను శనివారం గెలుచుకుంది. గ్వాలియర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదాని కృష్ణపట్నం పోర్టు పాల్గొనడం జరిగింది క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా అటల్ బిహారీ వాజ్‌పేయి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ తో కలిసి ప్రజలలో పెట్టుబడి పెట్టడం, మంచి భవిష్యత్తును నిర్మించడం అనే థీమ్‌తో వార్షిక ఈవెంట్‌ను నిర్వహించారు . అదాని కృష్ణపట్నం పోర్టు నుంచి రెండు బృందాలు క్వాలిటీ సర్కిల్ కేటగిరీ ఎంట్రీ క్రేన్ యొక్క అప్‌గ్రేడ్ చేసిన మల్టీఆపరేషన్ కైజెన్ కేటగిరీ ఎంట్రీ క్విక్ రిలీజ్ హుక్ ఫర్ ఎక్స్‌కవేటర్ షిఫ్టింగ్ ఇన్ వెస్సెల్ హాచ్“లో దాని ఫ్లాగ్‌షిప్ కేస్ స్టడీస్‌ను ప్రదర్శించడం ద్వారా జాతీయ సమావేశంలో పాల్గొన్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు ఈ సంవత్సరం తైవాన్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ క్వాలిటీ సర్కిల్ అర్హత సాధించాయి. అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఈఓ జగదీష్ పటేల్ జట్టును అభినందించారు. ఈ జాతీయ సదస్సులో భారతదేశంలోని వివిధ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలు పాల్గొన్నాయన్నారు. పరిశ్రమలు నాణ్యత, ప్రక్రియ, భద్రత, కార్యాచరణ శ్రేష్ఠత మొదలైన వాటి మెరుగుదల కోసం వారు అనుసరించిన అత్యుత్తమ నాణ్యత భావనలను అందించాయిని తెలిపారు.

## కండలేరులో 56.964 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), జనవరి 4 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయం లో శనివారం ఉదయానికి56.964 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 700 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 950 క్యూసెక్కులు,1వ బ్రాంచి కెనాల్ ద్వారా 70 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1145 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ఉపకులాల వారిగా ఎస్సీల స్థితిగతులను అందజేయండి

### అధికారులకు సూచించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా




**నెల్లూరు, జనవరి 4 ప్రభత వార్త – కలెక్టరేట్** శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ జిల్లా స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఉపకులాల వారీగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా ఎస్సీ ల స్థితిగతులను అందజేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారందరికీ సమానస్థాయిలో అందాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, కమిషన్ జిల్లాలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు.తొలుత ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆత్మీయ స్వాగతం పలికిన అనంతరం జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిషన్ వారికి వివరించారు.ఈ సందర్భంగా కమిషన్ ఉద్దేశాలను చైర్మన్ వివరిస్తూ రిజర్వేషన్ ప్రయోజనాలు అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి రాష్ట్రాలు షెడ్యూల్ కులాలను ఉప వర్గీకరించవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను నియమించిందన్నారు. ఇందులో సాంఘిక, ఆర్థిక, విద్యా పరంగానే కాకుండా రాజకీయంగా కూడా షెడ్యూల్డ్ కులాల స్థితిగతులను పరిశీలన చేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాల షెడ్యూల్ కులాల లబ్ధిదారుల్లో ఉపవర్గాలను కూడా పరిశీలించవలసి ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలలో 59 ఉప కులాల వారున్నారని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 45 కు పైగా ఉప కులాల వారున్నారని తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉండడంతో, ఆ ప్రాంతం నుండి అరవ మాలల పేరుతో కొందరు మన రాష్ట్రంలో స్థిరపడిపోయారన్నారు. సామాజిక , ఆర్థిక ప్రొఫైల్ ఆధారంగా ఉపకులాల వర్గీకరణను పరిశీలిస్తామన్నారు. అదేవిధంగా స్వయం సహాయక గ్రూపులు, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుల్లో ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా డి ఆర్ డి ఏ పథక సంచాలకులను ఆదేశించారు. అలాగే హౌసింగ్ లబ్ధిదారుల్లోని ఉప కులాల వివరాలను కూడా సమర్పించాలన్నారు. అదేవిధంగా రాజకీయపరంగా ఉమ్మడి జిల్లాలోని జడ్పిటిసి, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తదితర పదవుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలను సమర్పించాల్సిందిగా జెడ్పి సీఈవో , డిపిఓ లను ఆదేశించారు. అదేవిధంగా వివిధ వర్గాలు వారి వినతలను పరిశీలించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు.

– జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కమిషన్ వారు కోరిన విధంగా వివిధ శాఖల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలు, అలాగే వివిధ పథకాల లబ్ధిదారుల్లోని షెడ్యూల్డ్ కులాల ఉప కులాల వివరాలతో కూడిన సమగ్ర నివేదిక అందజేయవలసిందిగా జిల్లా అధికారులకు సూచించారు. తొలుత ఆర్ అండ్ బి అతిథి గృహంలో కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ సౌజన్య, డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి లతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎస్సీ కులాల వినతులతో దద్దరిల్లిన కలెక్టరేట్

### ఎస్సీ కులాల ఉప వర్గీకరణ పై అర్జీలు స్వీకరించిన చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా
### ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు
### 363 అర్జీలను అందజేసిన ఎస్సీ పౌరులు, కులసంఘాలు



**నెల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త – కలెక్టరేట్** ఎస్సీ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించినందుకు నెల్లూరుకు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఎస్టీ ప్రజలు, కుల సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో అర్జీలు అందజేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ పై జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి అధికారులతో కమిషన్ చైర్మన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ ప్రజలు, సంఘాల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. పలువురు కుల సంఘాల నేతలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమని, వెనుకబాటుతనానికి అది పరిష్కారం చూపదని కొందరు అర్జీలు అందజేశారు. ఎస్సీలు ఐక్యంగా ఉండాలని, కులగణన పక్కాగా చేపట్టాలని పలువురు కోరారు. ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలేయర్ సమ్మతం కాదని అర్జీలు అందజేశారు. వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని, రెండు కులాలు ఐక్యంగా కలిసి ఉండడం లేదని కుల సంఘాల నాయకులు కమిషన్ కు వినతి పత్రాలు అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కే కట్టుబడి వుండాలని కోరారు. 2021 జనాభా లెక్కలను సమగ్రంగా లెక్కించి కులగణన చేపట్టాలని పలువురు నాయకులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. మొత్తం 363 అర్జీలను కమిషన్ చైర్మన్ కు అందజేశారు. దళిత క్రిస్టియన్లను కూడా ఎస్సీలుగా ప్రకటించాలని కోరారు. 85 శాతం మంది మాలలు ఉద్యోగులుగా ఉంటే, కేవలం 15 శాతం మాత్రమే మాదిగలు ఉద్యోగులుగా ఉన్నారని, వెంటనే వర్గీకరణ చేపట్టాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నియమించిన కమిషన్లు అన్నీ కూడా వర్గీకరణకు అనుకూలంగానే తమ నివేదికలు అందించాయని కూడా చైర్మన్ కు కుల సంఘ నేతలు విన్నవించారు. వర్గీకరణను అడ్డుకోవడం మంచిది కాదన్నారు. నెల్లూరు జిల్లాలో ఎస్సీల్లో లేని కులాలను పరిగణలోకి తీసుకోవద్దని కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టడంతో చాలామంది లబ్ధి పొందారని, అనంతరం దీనిని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం నిలుపుదల చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ సౌజన్య, డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి పాల్గొన్నారు.

## బుచ్చికి బైపాస్ వస్తే టౌన్ అభివృద్ధి చెందుతుంది



### ఎంపి ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళనున్న కూటమి నేతలు





**బుచ్చి జనవరి 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ రోడ్డు చాలా అవసరమని బుచ్చి ప్రజలు స్పష్టం చేస్తున్నారు.రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్‌రోడ్డు వస్తే చల్లాయపాళెం,సాల్మాన్‌పురం,జెండాదిబ్బ గ్రామాలు కలుస్తాయి.ముందే బుచ్చిరెడ్డిపాళెం రేబాల వరకు విస్తరించి ఉంది. చెల్లాయపాళెం రోడ్డు సమీపం నుండి సబ్‌స్టేషన్ వరకు గతంలో చేసిన సర్వే ప్రకారం రోడ్డు వస్తే బుచ్చిరెడ్డిపాళెం టౌన్ ఉహాలకందని అభివృద్ధి చెందుతుందని పలువురు పెద్దలు చెబుతున్నారు.గతంలో బైపాస్‌రోడ్డుకోసం మూడు సర్వేలు నిర్వహించారు.రెండో సర్వే కావేటిపాళెం పొలాల గుండా వెళుతుంది.ఈ ప్రాంతంలో రైతులు కూడా సుముఖంగా వున్నట్లు చెబుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణం విషయం దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి బుచ్చికి బైపాస్ గురించి ప్రయత్నిస్తే వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**బుచ్చికి బైపాస్ చాలా అవసరం : కాసా శ్రీనివాసులు (బిజెపి నాయకులు)** రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీకి బైపాస్‌రోడ్డు చాలా కీలకమని బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు అన్నారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. బైపాస రోడ్డు నిర్మాణం జరిగితే ఇంజ నీరింగ్ కాలేజిలు, సూపర్‌స్పె షాల్టీ హాస్పటల్స్ వంటివి వచ్చే అవకాశం ఉంది.

**బైపాస్‌రోడ్డు విషయం ఎమ్మెల్యే,ఎంపి దృష్టికి తీసుకొని వెళతాం : వింజం రామానాయుడు ( టిడిపి నాయకులు )** బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్‌రోడ్డు చాలా అవసరం ఈవిషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు టిడిపినాయకులు వింజం రామానాయుడు తెలిపారు.రోజురోజుకి బుచ్చిరెడ్డిపాళెం ముంబాయి రహదారిలో ట్రాఫిక పెరిగి పోతుంది.దీనికి తోడు యాక్సిడెంట్‌లు అవుతున్నాయి. బుచ్చికి బైపాస్ వస్తే బుచ్చి టౌన్ అభివృద్ధి చెందుతుందని అన్నారు.నెల్లూరులో గతంలో వేసిన మిని బైపాస్‌రోడ్డు ప్రస్తుతం ఏవిధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి పరిశీలించాలని అన్నారు.గతంలో మిని బైపాస్ రోడ్డు విషయం వ్యంగ్యంగా మాట్లాడిన సందర్బాలు ఉన్నాయి.ప్రస్తుతం నెల్లూరు మినిబైపాస్ రోడ్డు ఏ విధంగా అభివృద్ధి చెందిందో చూడాలని ఆయన పేర్కున్నారు.

**బుచ్చి టౌన్ అభివృద్ధి చెందాలంటే బైపాస్ కీలకం : మాదవ్ ( జనసేన మండలాద్యక్షులు )** బుచ్చిరెడ్డిపాళెం కి బైపాస్‌రోడ్డు చాలా అవసరం కూటమి నాయకులందరు చర్చించుకొని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు జనసేన మండలాద్యక్షులు మాదవ్ తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం అభివృద్ధి చెందాలంటే బైపాస్ చాలా కీలకమని అన్నారు.

## తెలుగుభాష అమృతభాష ప్రపంచ తెలుగు సమాఖ్య రెండో రోజు ఘనంగా ప్రారంభమైన కార్యక్రమాలు

### - ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




**నెల్లూరు రూరల్, జనవరి 4, ప్రభాతవార్త** తెలుగు భాష పరిరక్షణ కోసం జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశాలు అభినందనీయమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. తెలుగు భాషను కాపాడుకుంట ేనే భవిష్యత్తు ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు భాష చాలా స్వచ్ఛమైన భాష అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య 2వ రోజు సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న కిషన్ రెడ్డికి ప్రపంచ తెలుగు సమాఖ్య ఉపాధ్యక్షులు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రపంచ తెలుగు సమాఖ్య ఉపాధ్యక్షులు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ప్రారంభోపన్యాసం చేశారు. తెలుగు భాష విశిష్టతను, సమాఖ్య ఏర్పాటు చేయడంలో ఉన్న ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు. తెలుగువారినంతా ఒక చోటకి చేర్చి వారంతా సమైక్యంగా ఉండాలన్నదే వరల్డ్ తెలుగు ఫెడరేషన్ ఆశయమని అన్నారు. అందులోభాగంగా “సంఘీభావమే బలం“ అనే నినాదంతో ఫెడరేషన్ పనిచేస్తోందని, తెలుగు సమాజ సమైక్యత కోసం నిరంతరం తపిస్తోందని వివరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి కి, ఇతర ముఖ్యఅతిథులకి, వరల్డ్ తెలుగు ఫెడరేషన్ ప్రతినిధులకి ధన్యవాదాలు తెలిపారు. కిషన్‌రెడ్డి చిన్నవయస్సులోనే రాజకీయాల్లో ప్రవేశించి బీజేపీ అభివృద్ధి కోసం నడుంబిగించారన్నారు. గడచిన 45 సంవత్సరాల కాలంలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా అంకితభావంతో పనిచేసి ఈ స్థాయికి చేరారని కొనియాడారు. తెలుగువారినందరిని ఒకే వేదికపైకి తేవడమే లక్ష్యం.. తెలుగువారందరినీ ఒకే వేదికపైకి తేవడమే ప్రపంచ తెలుగు సమాఖ్య లక్ష్యమని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఈ సమావేశాలు నిర్వహించామని, మళ్లీ చాలా సంవత్సరాల తర్వాత ఇక్కడ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమాఖ్య ఏర్పడిన గత 30 సంవత్సరాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, విజయవాడ,విశాఖపట్నం వంటి మహానగరాలలో సమావేశాలు నిర్వహించామన్నారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారిని కలిపేలా దుబయ్, సింగపూర్, మలేషియా ఇతర దేశాల్లో కూడా సభలు జరిపామన్నారు. తెలుగుభాష అభివృద్ధి కోసం సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా దత్ పడుతున్న తపన అభినందనీయమని కొనియాడారు. తనను ఈ ఫెడరేషన్‌లో భాగం చేసి, ఒక సమిధని చేసిన ఇందిరా దత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ లాంటి కమ్మనైనది తెలుగు భాష అని, ఇది ఎప్పటికీ మృతభాషగా కాకుండా, అమృతభాషఖిగా చిరకాలం వర్ధిల్లాలంటే.. మనమందరం తెలుగుభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు జాతి పేరు ప్రపంచమంతా వినపడేలా ఖితెలుగు దేశంఖి పార్టీని పెట్టిన ఘనత నందమూరి తారకరామారావు గారిదన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ మూడురోజుల అంతర్జాతీయ మహాసభలని ప్రారంభించడం శుభకరమన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు,కేంద్ర మాజీమంత్రి శ్రీమతి పురందేశ్వరి గారు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి లాంటి ప్రముఖులంతా ఈ మహాసభలలో భాగం పంచుకోవడం అభినందనీయమన్నారు. వరల్డ్ తెలుగు ఫెడరేషన్ చేపట్టే ఎలాంటి కార్యక్రమానికైనా తన వంతు సహాయసహకారాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని వేమిరెడ్డి స్పష్టంచేశారు. ంద్రమంత్రికిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మాతెలుగు తల్లికి మల్లెపూదండ అన్న ఎంత మాధుర్యం ఉందో తెలుగు భాషలోనూ అంతే మాధుర్యం ఉందన్నారు. తెలుగు భాషను, సంస్క ృతిని, సంప్రదాయాలను కాపాడుకునేందుకు గత 32 ఏళ్లుగా ప్రపంచ తెలుగు సమాఖ్య చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. 2వ శతాబ్ధ కాలం నుంచే తెలుగు వాడుకలో ఉందని చరిత్ర చెబుతోందన్నారు. దేశ సాహిత్యంలో తెలుగుకు ఉన్న స్థానం ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఎందరో మహానుభావులు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశారన్నారు. నిజాం కాలంలో నిర్భంధాల మధ్య ఉన్న తెలుగు నేడు స్వేచ్ఛావాయువులు పీల్చుతోందన్నారు. ఇంగ్లీషు మోజులో తెలుగును చిన్నచూపు చూడొద్దని, మాతృభాషలో చదువుకున్న ఎందరో దేశ సేవలో ఉన్నారన్నారు. ఇంగ్లీషుతో అభివృద్ధి రాదని,మాతృభాషతోనే జాతి ఉనికి, జాతిఅభివృద్ధి ఉంటుందన్నారు. మనో వికాసం మాతృభాషతోనే సాధ్యమని వివరించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి.. తెలుగు భాషను పరిరక్షించేందుకు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ రంగంలో అనేక వందలాది అంశాలను తెలుగులో అందిస్తున్న అజ్ఞాత వ్యక్తులను ఆయన అభినందించారు. డిజిటల్ యుగంలో అన్ని విషయాలను తెలుగులో అందించే సామర్థం ఉందని, టెక్నాలజీని ఉపయోగించి తెలుగు సాహిత్యాన్ని, సంస్క ృతిని భద్రపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లో ఉన్న అనేక వస్తువుల పేర్లు తెలుగులో కనుమరుగు అవుతున్నాయని, ఇంగ్లీషు మోజులో పడి సంప్రదాయాలను మర్చిపోతున్నామన్నారు. ఇంట్లో మనం వాడే వస్తువుల పేర్లయినా తెలుగులో పలికితే ఇంట్లో ఉండే పిల్లలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. న్యాయస్థానాల్లో తెలుగు వాడకం శుభపరిణామన్నారు. తెలుగు సినిమాలు, తెలుగు రచనలు, తెలుగు యాసలు.. తెలుగును సజీవంగా ఉంచుతున్నాయని, ఈ మార్పు అన్ని చోట్లా వస్తే తెలుగు భాష ఎప్పటికీ నిలిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేదికపై సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించిన బృందాన్ని వారు సత్కరించారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తున్న కళాకారులను వారు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అభినందనీయం



**కలువాయి డిసెంబర్ 4 ప్రభాతవార్త :** కలువాయి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు తెలుగుదేశం మండల పార్టీ అద్యక్షులు చల్లా రఘురామిరెడ్డి, కలువాయి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి మధ్యహ్న బోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారాలోకేష్ ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ నేతృత్వంలో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో విద్యార్దులకు వారు స్వయంగా అన్నం వడ్డించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## సంగం అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిదండ్రులకు అవగాహన



**సంగం జనవరి 4 ప్రభాతవార్త :** సంగం మండలంలోని సంగం సెక్టార్ మిక్సెడ్ కాలనీలో శనివారం ఈసిసిఈడేని సూపర్‌వైజర్ పద్మావతి నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లల్లో అక్షరాలు మరియు సంఖ్యలను గుర్తించడం రాయడం మరియు సృజనాత్మకత వంటి కార్యక్రమాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దీని వల్ల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రంలో ఏమి నేర్చుకుంటున్నారు,ఏ విధంగా నేర్చుకుంటున్నారు. అనే దానిపై తల్లులకు అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి నెల 5 వ తేదిన ఈసిసిడేను నిర్వహించడం జరుగుతుందని కాని ఈనెల 5 వ తేది ఆదివారం రావడం వల్ల 4 వ తేది ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నులు వసూళ్లు వేగవంతం చేయండి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు పారిశుధ్య విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను మరింత వేగవంతం చేసి సకాలంలో వాటిని పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి రావాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నుల వసూళ్లపై సంబంధిత పంచాయతీల కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి నూరుశాతం వసూలు అయ్యేలా చూడాలన్నారు. ప్రజలు కూడా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, మండలంలోని అన్ని పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

## పొలంబడి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరు సహాయ వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో పొలంబడి కార్యక్రమాన్ని ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో పారదర్శకంగా విజయవంతం చేసేలా సంబంధిత మండల వ్యవసాయాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఏవోలు, విస్తరణాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక ఎఫ్‌పీవోతో టైఅప్ చేసుకుని వారు తయారు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఒక ప్రణాళికను తయారు చేసుకుని సంబంధిత ఎఫ్‌పీవో పరిధిలోని రైతులతో కూడా ప్రత్యేకంగా చర్చించి వ్యవసాయ ఉత్పత్తులకు మరింత నాణ్యమైనవిగా తయారు చేసేలా వారిలో అవగాహన పెంచాలన్నారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు , పురుగుమందులు వాడుకునేలా రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయాధికారులు ఇందిరావతి, కృష్ణయ్య, శ్రీలక్ష్మి, శ్రీహరి, సురేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరులోని శివాజీనగర్‌కు చెందిన టీడీపీ నాయకుడు దోనిపర్తి దశయ్య మనవడు రఘుబాబు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం విధితమే. ఈ మేరకు శనివారం వారి నివాసంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. గోపాల్, విజయ్, మురళీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మార్గశిర శనివారం ఆలయంలో స్వామివారికి ప్రాత:కాలమునే ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మల్లికార్జునరెడ్డి-సుప్రజ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్‌పిటిసి తుమ్మల లక్షయ్యను పరామర్శించిన ప్రసన్న



**కోవూరు జనవరి 4 ప్రభాతవార్త :** విడవలూరు మండలం జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్యను వైసిపి అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నెల్లూరోని అపోలో హాస్పట్‌లోకి వెళ్ళి పరామర్శించారు. లక్ష్మయ్య మెదడుకు ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా ఆయనను పరామర్శించారు. ఈకార్య క్రమంలో ఆయన వెంట జిల్లా అధికారప్రతినిధి వీరి చలపతి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్లంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి, జిల్లా రైతు విభాగం అద్యక్షులు పూండ్ల అచ్యుత్‌రెడ్డి, రాష్ట్ర డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, విడవలూరు మండలాద్యక్షులు కాటంరెడ్డి నీవన్‌రెడ్డి, చౌకచర్ల ఎంపిటిసి ఆనపల్లి ఉదయ్‌బాస్కర్, వైఎస్ ఆర్‌సిపి నాయకులు బిరదవోలు రూప్‌కుమార్‌రెడ్డి, తదితరులున్నారు.

## వెంగారెడ్డిపాళెంలో ఈసిసిఈడే

**సంగం జనవరి 4 ప్రభాతవార్త :** సంగం మండలంలోని వెంగారెడ్డిపాళెంలో ని అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం ఈసిసిఈడేని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇందులో భాగంగా పిల్లల్లో అక్షరాలు మరియు సంఖ్యలను గుర్తించడం రాయడం మరియు సృజనాత్మకత వంటి కార్యక్రమాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. దీని వల్ల పిల్లలు అంగన్‌వాడీ కేంద్రంలో ఏమి నేర్చుకుంటున్నారు,ఏ విధంగా నేర్చుకుంటున్నారు. అనే దానిపై తల్లులకు అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి నెల 5 వ తేదిన ఈసిసిడేను నిర్వహించడం జరుగుతుందని కాని ఈనెల 5 వ తేది ఆదివారం రావడం వల్ల 4 వ తేది ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ సుగుణమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు,అంగన్‌వాడీ ఆయా పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ భోజన పథకం

**మర్రిపాడు, జనవరి4,ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భోజనసదుపాయం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మర్రిపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈకార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం మున్ముందు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించాలని టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ విజయలక్ష్మి, కళాశాల సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-కార్పోరేషన్ :** తమ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉతీర్ణులైన వారికి ఉద్యోగ అవకాశం కల్పించటం జరుగుతుందని మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ చైర్ పర్సన్ షేక్.రబియ తెలిపారు. శనివారం నగరంలోని స్దానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ పథకం ఈఈఎల్‌టిపి ప్రాజెక్ట్ కింద జిఅల్లాలోని ఎస్సీ,ఎస్టీ, ఈడబ్ల్యూ ఎఫ్ తెగలకు చెందిన కనీస విద్యార్హత పదవతరగతి గా కలిగిన వారికి రెండు నెలల పాటూ కాంప్యూటర్స్‌లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అనంతరం సర్టిఫికేట్ అందించి ఉద్యోగ అవకాశం కల్పిచనున్నామని మరిన్ని వివరాలకు 6281259285కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్.సలీం,అన్నదేవుల సాయి కుమార్‌రెడ్డి, షేక్.ఆయేషా, పఠాన్‌రఫీ, కల్పలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన దినోత్సవ గోడ ప్రతుల ఆవిష్కరణ



**వెంకటాచలం,జనవరి 4,ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీ జాతీయ సేవా పథకం యూనిట్ 4 ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రతిభా పోటీలను నిర్వహించ నున్నారు దీనికి సంబంధించిన గోడ ప్రతులను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయభాస్కర రావు గారు యూనివర్సిటీ లోని ఉపకులపతి చాంబర్ నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పోటీలను యూనివర్సిటీ జాతీయ సేవా పథకం యూనిట్ 4 నిర్వహించనున్నదని తెలుపుతూ, ఇలాంటి కార్యక్ర మాల ద్వారా విద్యార్థుల్లో జాతి సమైక్యత భావాన్ని మరియు దేశభక్తిని పెంపొందించడం తమ ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సచివులు డాక్టర్ కే. సునిత గారు కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్ విజయ గారు ఎన్ ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ హను మారెడ్డి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డిలు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ లో 2025-2026 కు దరఖాస్తులు

**వెంకటాచలం,జనవరి 4,ప్రభాతవార్త:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ (ఐఐటిటిఎం), 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఐఐటిఎమ్ అడ్మిషన్ కమిటీ తెలిపారు. కోర్సు వివరాలు 1.ఎమ్‌బిఏ(ఐఐటిటిఎం)-కాల వ్యవధి 2 సంవత్సరాలు 2.బిబిఏ (టిటిఎం)-కాల వ్యవధి 3 సంవత్సరాలుఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుబాటులో ఉంది (షరతులు వర్తిస్తాయి). ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల చేసుకోవచ్చుఅధికారిక వెబ్ సౌట్:డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.ఐఐటిటిఎమ్.ఏసి.ఇన్‌మరిన్ని వివరాలకోసం అడ్మిషన్ కమిటీ సభ్యులు చాంద్ భాష ను పూర్తి వివరాలను కోసం ఈ క్రింది ఫోన్ నంబర్‌ను 9966462786 సంప్రదించవలను

## విధ్యార్థుల భోజనానికి కోఆప్షన్ సయ్యద్ సాయం

**రాపూరు,జనవరి4ప్రభాతవార్త :** రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడాది నుండి దాతల సహాయంతో విద్యార్థులకు నిర్వహిస్తున్న మద్యాహ్న బోజన పథకానికి రాపూరు మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ శనివారం నగదు సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కళాశాల పట్టణానికి దూరంగా వుండటంతో కళాశాల విద్యార్థులు మద్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చేందుకు ఇబ్బందులు పడుతుంటారు. దీంతో కళాశాల ఆధ్యాపకులు దాతల సాయంతో విద్యార్థులకు ఇక్కడ మద్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థులకు తన వంతు సాయంగా సయ్యద్ రూ. 10వేలు అందజేసినట్లు తెలిపారు.

## ఎస్సీ వర్గీకణకోసం ఏకసభ్య కమీషన్‌కు రంగయ్య వినతి

**రాపూరు,జనవరి4ప్రభాతవార్త :** రాష్టంలో త్వరితగతిన ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య శనివారం నెల్లూరుకు వచ్చిన వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం సమర్పించారు. 2024 ఆగష్టు 1వ తేది ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట ప్రభుత్వాలకు ఇస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంంకోర్టు తీర్పు ఇవ్వడం శుభపరిమాణమని దీనిపై రాష్ట ప్రభుత్వం స్పందించి వర్గీకరణ నిమిత్తం నియమించిన ఏకసభ్య కమీషన్ త్వరితగతిన వర్గీకరణ జరిగేలా చూడాలన్నారు. 2004 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ వున్న సమయంలో మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్యా,ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. వర్గీకరణ రద్దు అయినప్పటి నుండి జనాభా అధికంగా వున్న మాదిగలు అన్ని రంగాలలో వెనుబడిపోయారని అందువల్ల ఎస్సీ వర్గీకరణ పక్రియను త్వరగా ముగించి ఉప వర్గీకరణ అమలు చేయాలని ఆయన ఏక సభ్య కమీషన్ దృష్టికి వినతి పత్రం ద్వారా తెలిపారు.

## ఇరువర్గాల దాడుల్లో సంబంధం లేని వ్యక్తి మృతి

**అల్లూరు,జనవరి 4,ప్రభాతవార్త:** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్త్ మోపూరు లో శుక్రవారం రాత్రి ఇరువర్గాల దాడుల్లో గొడవలకు సంబంధం లేని చేజర్ల కార్తీక్(21) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు వివరాలు మేరకు నార్త్ మోపూరు డిసెంబర్ 31వ తేదీ కొట్లాటలు జరగ ఆ గొడవలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం రాత్రి నార్త్ మోపూర్ సెంటర్ నందు దాడులు చేసుకోగా ఈ గొడవలకు సంబంధం లేని కార్తీక్ దూరంగా ఫోన్ మాట్లాడుతుండగా వెనుక వైపు నుండి రాడ్లతో దాడి చేయగా అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు చేజర్ల కార్తీక్(21)ను అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు ఉన్న ఒకే ఒక కొడుకు మరణించడంతో తల్లి పద్మ ఆవేదన అందరిని కలిచి వేసింది పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఏ వన్ ముద్దాయిగా సుధీర్ ఏ టుగా నాని మిగిలిన ఆరు మందిని అదుపులోకి తీసుకున్నారు

## కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుంది



**దగదర్తి, జనవరి04 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకుని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం సుఖమయం అవుతుందని కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. దగదర్తిలోని జూనియర్ కళాశాలనందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి శాశనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం రావడం ఒక వరమని తెలియచేశారు. విద్యార్థులకు పోషకవిలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామని తెలియచేశారు. ఆకలితీర్చిన అన్నపూర్ణమ్మ మహాతల్లి డొక్కా సీతమ్మపేరు ఈ పథకానికి పెట్టడం ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. ఈ పథకం ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ కాలేజీలో చేరు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని తెలియచేశారు. ఈ పథకంద్వారా రాష్ట్రవ్యాప్తంగా 33లక్షలమంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారని తెలియచేశారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ఆలోచనలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈ పథకం రావడం జరిగిందని తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, నెల్లూరు పార్లమెంట్ రైతు ప్రధానకార్యదర్శి జలదంకి శ్రీహరినాయుడు, తహశీల్దారు పి.కృష్ణ, ఎంపిడీఓ, ఎంఈఓ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఆటోని ఢీకున్న ఆర్టీసి బస్సు , భార్య భర్తలు మృతి



**సంగం జనవరి 4 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం వద్ద వేకోజామున ఆర్టీసి బస్సు ఆటోని ఢీకున్న సంఘటనలో భార్యభర్తలు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనసూయనగర్‌కి చెందిన వెంకటశేషయ్య మృతి చెందాడు. భార్య వరలక్ష్మీ నెల్లూరులోకి చికిత్స పొందుతు మృతి చెందింది. అనసూయనగర్ నుండి సంగంకి ఆటోలో కూరగాయలు వేసుకొని వెళుతుండగా ఆత్మకూరు వైపు నుండి వస్తున్న ఆర్టీసు బస్సు పొగమంచులో కనబడక ఆటోను ఢీకొనడంతో వెంకట శేషయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య వరలక్ష్మీని నెల్లూరు వైద్యశాలకు తరలించగా ఆమె అక్కడ వైద్యం పొందుతు మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనతో అనసూయనగర్‌లో విషాధచాయలు అలముకున్నాయి. వెంగారెడ్డి పాళెం సెంటర్‌లో గతంలో కూడా అనే సార్లు ఇటువంటి ప్రమాదాలు జరిగి ఉన్నాయి. వైవే అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వరికుంటపాడు సొసైటీ అధ్యక్షుడు రేసులో సందిరెడ్డి



**ఉదయగిరి, జనవరి 4, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండలం సొసైటీ అధ్యక్ష పదవి రేసులోలీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు ఉన్నట్లు చర్చలు జోరందుకున్నాయి. లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఉన్న సందిరెడ్డి రామారావు తెలుగుదేశం పార్టీ అభిమానిగా, శాసనసభ్యులు కాకర్ల సురేష్ గెలుపు కోసం అత్యంత కృషి చేసిన విషయం విధితమే.. రామారావు చేసిన కృషి పట్ల నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు, నాయకులు అందరూ అవకాశం వస్తే అతనికి పదవి ఇద్దామన్న ఆలోచనలో ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. పార్టీని నమ్ముకుని శాసనసభ్యులకు విధేయుడుగా ఉన్న సందిరెడ్డి రామారావు పట్ల శాసనసభ్యులు కూడా తనకు అవకాశం ఇచ్చి గౌరవిద్దాం అన్న భావంతో ఉన్నట్లు టీడీపీ వర్గీయుల్లో చర్చలు జరుగుతున్నాయి. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి వరికుంటపాడు మండలంతో పాటు నియోజకవర్గంలో తమదైన గుర్తింపు కలిగి ఉన్న లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావుకి పదవి దక్కుతుందని పలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మృతిచెందిన బాలుడి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి04 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్‌లో జరిగిన విషాదఘటనలో మృతిచెందిన బాలుడు కోనమల్లి చక్రధర్ (11) కుటుంబసభ్యులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శనివారంరాత్రి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు ఏగూరి చంద్రశేఖర్, బుర్లా శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శిగా నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి



**కావలి, జనవరి04 ప్రభాతవార్త :** వైసిపి కావలి పట్టణ 25వ వార్డు ఇన్‌చార్జి, ప్రచార కమిటీ అధ్యక్షుడుగా పనిచేస్తున్న నెల్లూరు వెంకటేశ్వరరెడ్డిని వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శిగా ఆ పార్టీ నియమించింది. 25వ వార్డు కౌన్సిలర్‌గా ఆయన సతీమణి సీతారావమ్మ 2014లో విజయం సాధించారు. నెల్లూరు వెంకటేశ్వరరెడ్డికి ఈ పదవి వరించడంతో శనివారం పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా కనమర్లపూడి



**కావలి, జనవరి04 ప్రభాతవార్త :** వైసిపి జిల్లా ఉపాద్యక్షులుగా కావలి మాజీ కౌన్సిలర్ కనమర్లపూడి వెంకటనారాయణను నియమించారు. ఆయన కుదవసంఘం మాజీ అద్యక్షుడుగా, వాణిజ్యవిభాగం మాజీ జిల్లాఅద్యక్షుడుగా, మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్‌గా, ఆర్యవైశ్య సంఘం మాజీ గౌరవాధ్యక్షుడుగా పలు పదవులు అలంకరించారు. ఆ పదవులకు వన్నె తెచ్చారు. కనమర్లపూడి మూడుసార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచి హ్యాట్రిక్ కౌన్సిలర్‌గా పేరు తెచ్చుకున్నారు. కనమర్లపూడికి వాగ్ధాటి మెండుగా ఉండడంతో ఆయనను వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆయన నియమింపబడడంతో పలురంగాల్లోనివారు శనివారం ఆయనకు అభినందనలు తెలిపారు.

## వన్ మ్యాన్ కమిషన్ ఛైర్మన్ ని నిలదీసిన కొప్పాల రఘు - పక్షపాత ధోరణితో వ్యవహరించిన కమిషన్ తీరుపై మండిపడ్డ జిల్లా మాల సంఘాలు



**నెల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శనివారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ వివిధ ప్రజా సంఘాల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన వన్ మ్యాన్ కమిషన్ ఒక వర్గానికే సపోర్ట్ చేస్తూ పక్షపాత ధోరణితో వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, మాల విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూరపాటి గోపాల్ మరియు మాల కుల సంఘాలు నాయకులు, మాల ఉద్యోగ సంఘాల నాయకులు, మాల మహిళా సంఘాల నాయకులు, మాల కార్మిక సంఘాల నాయకులు, మాల న్యాయవాదులు సంఘం నాయకులు. - కొప్పాల రఘు మాట్లాడుతూ.... జిల్లాకు వన్ మ్యాన్ కమిషన్ రాకపై ముందస్తు ఎస్సీ సంఘాలతో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ్ భాస్కర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి అధ్యక్షతలో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారని ఇందుకు సంబంధించి పోలు అంశాలను చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై జిల్లా అధికారులు రెండు వర్గాల మధ్య ఎలాంటి ఉద్రిక్తలు చోటు చేసుకోకుండా చూడాలని కమిషనర్ కు సహకరించాలని కోరగా మాలలు అధికార యంత్రాంగానికి సహకరిస్తారని చెప్పడం జరిగిందని అయితే తిక్కన ప్రాంగణంలో విజ్ఞప్తులు చేసే విధానం పోయి ఒక వర్గంతోనే ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేసిన వన్ మ్యాన్ కమిషనర్ తీరు పట్ల తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఈ విషయాన్ని అధికారుల సమక్షంలో నిర్వహించడం బాధాకరమని వాపోయారు. విజ్ఞప్తులు తీసుకొని వచ్చిన మాల కుల సంఘాల నేతలను అక్కడ నుంచి చల్లా చదరం చేసి మిగతా కులానికి చెందిన వారిని మాత్రం తిక్కన ప్రాంగణంలో కూర్చోబెట్టి చర్చించడం పట్ల తీవ్రంగా మాలలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.

## ఈ కేసులో పోలీసుల నేరగాళ్లు ప్రత్యక్ష సాక్ష్యాలు ఇవిగో అంటూ మీడియా ముందుకు వచ్చిన మాజీ మంత్రి కాకాని



**నెల్లూరు రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎదిరిస్తూ గళం విప్పిన నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిందని మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జిల్లా పోలీస్ పనితీరుపై సీరియస్ అయ్యారు. వెంకటాచలం మాజీ జడ్పిటిసిగా పనిచేసిన వెంకట శేషయ్య యాదవ్ ను అక్రమ కేసులో ఇరికించారని దానికి తగ్గ ఆధారాలు తో మీడియా ముందుకు వచ్చానంటూ వివరించారు. వెంకట శేషయ్య విషయంలో ఎంతటి తప్పుడు కేసు పెట్టారో ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఓ మహిళ ఇచ్చిన కంప్లైంట్ తో మాజీ జడ్పిటిసి వెంకటశేషయ్యని అరెస్టు చేశామని చెప్పిన పోలీసులు కోర్టుకు కూడా తప్పుడు సాక్ష్యాలు అందించారని చెప్పారు. నేరగాళ్లను పట్టుకుని శిక్షించాల్సిన పోలీసులు నేరగాళ్లుగా మారారని అన్నారు. వెంకటాచలం సీఐ. ఆర్ ఐ ఈ కేసు విషయంలో ఎంత దారుణంగా వ్యవహరించారంటే.. ఈ విషయంపై జిల్లా ఎస్పీ ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఆ మహిళ ఇచ్చిన కంప్లైంట్ లో తెల్లకాయితలపై సంతకాలు పెట్టించుకుని వెంకట శేషయ్య బెదిరించినట్లు కంప్లైంట్ క్రియేట్ చేశారని తెలిపారు. 2022లో 15వ తారీకు ఆమెను బెదిరించి స్టాంప్ పేపర్ లపై సంతకాలు పెట్టించుకున్నట్లు అది ఎవిడెన్స్ గా చూపించి జైలుకు పంపించారని వివరించారు. అయితే సమాచార హక్కు చట్టం కింద తీసుకున్న వివరాల ప్రకారం కొవ్వూరు రిజిస్టర్ ఇచ్చిన వివరాల మేరకు ఆ స్టాంప్ పేపర్స్ 22.12.2024 నా శ్రావణి అనే ఆమె కొనుగోలు చేసినట్లు తెలిపారు అన్నారు. అదే స్టాంప్ పేపర్స్ 2022లో ఇచ్చినట్టు పోలీసులు చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. దీన్ని బట్టి ప్రభుత్వం ఏమి చెబితే అది చేసే పరిస్థితిలో పోలీసులు ఉన్నారని వివరించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు చేయడం వల్లే ఇలాంటి అక్రమ కేసులు బలయిస్తున్నారని చెప్పారు. ఆరోజు వెంకటేశయను అరెస్ట్ చేసినప్పుడు వేదయపాలెం పోలీస్ స్టేషన్ కి వెళ్లినందుకు నాపైన కేసు పెట్టారని కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి కేసులకు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. నన్ను అరెస్ట్ చేస్తే జైల్లో నుంచి పోటీ చేస్తానని చెప్పారు.

## విద్యార్థుల మానసిక వికాసానికి ప్రేరణ తరగతులు- ఎంఈఓ



**ఉదయగిరి, జనవరి 4, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు అధ్యక్షతన ఏపీ ఆర్ ఎస్ గండిపాలెం పాఠశాల నందు వి.నారాయణ రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించడమైంది. ఈ సందర్భంగా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నందు విద్యార్థులు నూటికి నూరుశాతం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఈ ప్రేరణ తరగతులు ఉపయోగపడతాయని, ఈ తరగతుల వలన విద్యార్థుల మానసిక వికాసం అభివృద్ధి చెందడంతో పాటు మేము సాధించగలము అనే నమ్మకం, జీవితంలో ముందుకు సాగుటకు నడిసముద్రంలో ఒడ్డుకు చేర్చే నావల ఈ ప్రేరణ తరగతులు ఉపయోగపడతాయని తెలియజేసి ఉదయగిరి మండలంలోని విద్యార్థులు తప్పనిసరిగా జిల్లా స్థాయి ర్యాంకులు సాధించాలని చెప్పారు. ఈ తరగతిలో నందు జిల్లా ఉన్నత పాఠశాలలైన గండిపాలెం, వెంగళరావు నగర్, అప్ప సముద్రం, ఏపీఆర్ఎస్ గండిపాలెం పాఠశాలలు కలిపి మొత్తం 111 మంది బాలురు, 70 మంది బాలికలు మొత్తం 181 మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

## ఖాదర్‌బీని సత్కరించిన గ్రామజ్యోతి సొసైటి మదనపల్లి



**కావలిరూరల్, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడిన వాక్ ఫర్ ఫ్రీడమ్ (డబ్ల్యూఎఫ్ఎఫ్) స్వచ్ఛ ఉద్యమంలో భారతదేశంలోని సుమారు ఏడు రాష్ట్రాలనుండి పాల్గొన్న 52 స్వచ్ఛంద సేవాసంస్థల అధినేతలకు మదనపల్లి గ్రామసొసైటి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. అందులో భాగంగా శనివారం మదనపల్లి అక్షయ ఫంక్షన్‌హాల్‌నందు ప్రియదర్శిని మహిళామండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీకి ప్రశంశాపత్రాన్ని అందచేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. స్వచ్ఛఉద్యమంలో ఖాదర్‌బీ స్వచ్ఛందంగా ప్రతిఫలాపేక్షరహితంగా, నిస్వార్థంగా ప్రపంచంలోని అన్నివర్గాల స్వేచ్ఛసాధనకోసం కృషిచేసిన ఎన్‌జిఒ అధినేతలకు ఏ–21 ఆస్ట్రేలియా ద మూమెంట్ ఇండియా ముంబయి మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామజ్యోతి సొసైటి మదనపల్లివారు ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా స్పందించి ప్రపంచవ్యాప్తంగా జరిగిన శాంతియుత స్వచ్ఛసాధన ఉద్యమంలో పాల్గొన్నందుకు ఈ సత్కారం లభించడం జరిగింది.

## బిజెపి కావలి మండల అధ్యక్షుడిగా జయకుమార్



**కావలిరూరల్, జనవరి04 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ స్థాయినుండి జాతీయస్థాయివరకు నూతన కమిటీలను ఏర్పాటుచేసుకోవడం జరిగింది. అందులో భాగంగా కావలి పట్టణంలోని నమస్కార్ హోటల్‌నందు శనివారం బూత్ కమిటీ అధ్యక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కావలి రూరల్ మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా రుద్రకోట గ్రామానికి చెందిన జరుగుమల్లి జయకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడారు. అందరి సహకారంతో మండలంలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయడానికి కృషిచేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు సివిసి సత్యం, పూర్వ మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు శ్రీనివాసులు, రంగారెడ్డి, క్రాంతికుమార్, కామాక్షి, సురేంద్ర, జయరామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం



**సంగం జనవరి 4 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం (జిపి) ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం కమిటి సభ్యులు ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు, బడి వయస్సు పిల్లల్ని బడిలో చేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈవిషయాలపై చర్చి జరిగింది. బోధనాభ్యసన అంశాలు విద్యార్థుల ప్రగతి,ప్రోగ్రస్ కార్డుల పరిశీలన,మౌళిక వసతులు,డొక్కా సీతమ్మ మధ్యహ్న భోజనం అమలు చేస్తున్న తీరు తెన్నులు,పాఠశాల నిధుల విడుదల ఖర్చు, పర్యవేక్షణ,తదితర అంశాలపై విస్తృతంగా చర్చి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం



**ఉదయగిరి, జనవరి 4, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని పాతూరు ఉర్దూ పాఠశాల నందు శనివారం యాజమాన్య కమిటీ సమావేశం హెడ్‌మాస్టర్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఈ కమిటీ ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఎస్‌జీ షాహిరా బేగం, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ, చైర్మన్ వైస్ చైర్మన్ రెహానా, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగరంలో వృద్ధుడి హత్య

**నెల్లూరు క్రైమ్, జనవరి 4, ప్రభాతవార్త :** నగరంలోని సంతపేట సమీపంలో ఉన్న తూకుమాను మిట్ట ప్రాంతంలో షేక్ అహ్మద్ భాష (65) అనే వృద్ధుడి హత్య జరిగింది. అహ్మద్ భాషా తూకుమాను మిట్టలో ఒంటరిగా నివాసం ఉంటూ స్థానిక గుప్తా పార్క్ సమీపంలో సైకిల్ షాప్ నిర్వహిస్తుంటారు. మృతుని కుటుంబ సభ్యులు దూరంగా చెన్నైలో నివాసం ఉంటున్నారు. శనివారం తెల్లవారుజామున ఇంటిలో విగత జీవిగా పడి ఉన్న అహ్మద్ బాషాను స్థానికులు గుర్తించి ములుముడి బస్టాండ్ సమీపంలో ఉన్న అతని అల్లుడు ఇబ్రహీం కు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఇబ్రహీం విషయాన్ని సంతపేట పోలీసులకు తెలియజేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న సంతపేట సీఐ శ్రీనివాసరావు మురుదేహాన్ని పరిశీలించారు. మృతుని పక్కనే అతనిపై దాడికి ఉపయోగించిన గడ్డపారను స్వాధీనం చేసుకున్నారు. మృతుని ఇంటి సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో నిత్యం కొందరు ఆకతాయిలు గంజాయి, మద్యం తీసుకుంటూ అల్లర్లకు పాల్పడుతుంటారని, వారిని మృతుడు అహ్మద్ బాషా తరచూ అరుస్తూ ఉంటాడని స్థానికులు తెలిపారు. వారే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. కృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడి మృతి

**నెల్లూరు క్రైమ్, జనవరి 4, ప్రభాతవార్త :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు పక్కన నివసిస్తున్న సుమారు 65 ఏళ్ల వయసు కలిగిన యాచకుడు మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## కెజిబివి పాఠశలను సందర్శించి సమగ్ర శిక్ష ఎపిసి



**మర్రిపాడు, జనవరి4,ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష నెల్లూరు అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య మర్రిపాడు మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థినిలకు అందు తున్న సౌకర్యాలు, సమస్యల గురించి ఆరాతీశారు. అనంతరం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి నాడు–నేడు పనుల పురోగతిని సమీక్షించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ధనలక్ష్మి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మర్రిపాడు, జనవరి4,ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల ఆవాజ్‌కమిటీ ఆధ్వర్యంలో శనివారం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఫాతిమా బేగం జీవిత చరిత్ర గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఆవాజ్‌కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రషీద్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో పఠాన్ రసూల్ సయ్యద్ కాలేషా, సయ్యద్ నాయబ్, షేక్ కాలేషా, ఆవాజ్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యారంభ దశలో సంరక్షణ,విద్య పై అవగాహన



**ఆత్మకూరు, జనవరి4,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని ఎస్టీకాలనీ–1, ఎన్ఆర్‌పేట, సుందర్‌నగర్, పేరారెడ్డిపల్లి మెయిన్, నెల్లూరుపాళెం ఎస్సీ, మండలంలోని కరంటపాడు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఇసిసిఇ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపి ఓ పి.సునీలత ఆయా కేంద్రాలను సందర్శిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా 5వ తేదీ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తారని , ప్రస్తుతం 5వ తేదీ ఆదివారం వచ్చినందున ఈకార్యక్రమాన్ని 4వ తేదీ శనివారం నిర్వహించామన్నారు. ఇసిసిఇలో భాగంగా ఈనెలలో సంఖ్యామానం కార్యక్రమాన్ని నిర్ణయించారు. అందులో భాగంగా చిన్నారులతో రోల్ ప్లే చేయించి అంకెల మీద అవగాహన కల్పించారు. చిన్నారులు వేషధారణలతో కూరగాయలు అమ్మేవారిలాగా, కొనేవారిలాగా యాక్షన్ చేస్తూ చేసి కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు శాఖాపరమైన మెటీరియల్, కార్యకర్తలు తక్కువ ఖర్చుతో తయారుచేసి ఆట వస్తువులతో విద్యను నేర్పించడం , వారిని సంరక్షించడం ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులకు తెలియ జేసి కేంద్రాలకు చిన్నారుల పంపి కేంద్రాలను బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రత్నమ్మ, నారాయణమ్మ, నాగేరమ్మ, అంగన్‌వాడీ కార్యక ర్తలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లిదం డ్రులు, కిశోరబాలికలు, కేంద్ర పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

## పార్టీ విధేయుడికి పట్టం



**వింజమూరు, జనవరి4,ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ విధేయుడు , వింజమూరు మండల యువ నాయకుడు గణపం రమేష్‌రెడ్డికి వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. వైఎస్ఆర్‌సిపి కేంద్ర కార్యాలయం నుండి జిల్లా కమిటీలో వింజమూరు పట్టణానికి చెందిన రమేష్‌రెడ్డిని జిల్లా ఆర్గనైజింగ్‌కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనల మేరకు నియామకం జరిగింది. 2009 నుండి వైసిపిలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారు. ఆయన పార్టీ కి చేసిన సేవలను గుర్తించిన మాజీ పార్లమెంట సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువనాయకుడు అభినవ్‌రెడ్డి , వింజమూరు జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సూచనలతో జిల్లా పార్టీ అధిష్టానం గణపం రమేష్‌రెడ్డికి పదవిని కట్టబెట్టింది. ఈసందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాని వమ్ము చేయక పార్టీ అభివృద్ధికి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యంగా ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచనల మేరకు పనిచేస్తానన్నారు. వింజమూరు పట్టణానికి చెందిన పల్లాల కొండారెడ్డికి జిల్లా ఉపాధ్యక్షుడి పదవి రావడం పట్ల అభినందించారు.

## పల్లాల అంకిత భావానికి పార్టీ కిరీటం



**వింజమూరు,జనవరి4,ప్రభాతవార్త:** వింజమూరు ఎంపిటిసిసభ్యులు , మాజీ మండల వైసిపి కన్వీనర్ పల్లా కొండారెడ్డికి పార్టీ పట్ల ఉన్న అంకిత భావానికి పార్టీ అధిష్టానం జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవిని కట్టబెట్టారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా కమిటీలో జిల్లా వైస్‌ప్రెసిడెంట్ జాబితాలో పల్లాల కొండారెడ్డి ని నియమించారు. పల్లాల నియామకం పట్ల శనివారం కొంకల వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో పల్లాల కొండారెడ్డిని ఘనంగా సత్కరించారు. స్థానిక బంగ్లాసెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు , మాజీ సొసైటీ అధ్యక్షుడు మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి, కొంకల వెంకటేశ్వర్లురెడ్డి, పల్లాల ప్రసాద్‌రెడ్డి ,చీమల హజరత్‌రెడ్డి , సురేష్‌లు పల్లాల కొండారెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలో వైసిపికి విస్తృతంగా సేవలందించిన వారిని ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తల సూచనల మేరకు సముచిత స్థానం కట్టబెట్టారన్నారు. అందులో భాగంగా నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి, యువనాయకుడు మేకపాటి అభినవరెడ్డి సూచనల మేరకు తనపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతను పార్టీ అధిష్టానం అప్పగించిందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చిన్నికృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి వైసిపి లో నిబద్ధత కలిగిన నాయకుడిగా పార్టీకోసం పనిచేస్తూ పేదవారి పక్షాన పోరాడుతూ ఎంతోమంది నిరుపేదలకు సాయమందించిన గొప్పనాయకుడన్నారు. అలాంటి నాయకుడిని ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం గర్వంగా ఉందన్నారు. పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న గణపం రమేష్‌రెడ్డికి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇవ్వడం అభినందనీయమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్లను సన్మానించిన ప్రవీణ్



**సీతారామపురం జనవరి 4 ప్రభాతవార్త ;** సీతారామపురం మండల తెలుగుయువతనాయకుడు ఎదమ ప్రవీణ్ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సీతారామపురం మండల అభివృద్ధికి సహాయ పడాలని కోరగా దానికి శాసనసభ్యులు స్పందించారు.అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు.ఈకార్యక్రమంలో రఘురామయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు రూ.60 లక్షల నిధులు మంజూరు



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఐదు సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు గానూ ప్రభుత్వం 60 లక్షల నిధులు మంజూరు చేసిందని ఆర్‌అండ్‌బీ ఏఈ సీహెచ్ చంద్రశేఖర్ తెలిపారు. కోవూరులోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సాంఘిక సంక్షేమ బాల బాలికల వసతి గృహాల్లో మరమ్మతులు, ఇతర పనులకు గానూ అంచనాలు తయారు చేసి యుద్ధప్రాతిపదికన పంపాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయని, దాని ప్రకారం ప్రస్తుతం ఈ వసతి గృహాల్లో ఏయే పనులు చేయాలనే విషయమై సంబంధిత సంక్షేమాధికారులతో మాట్లాడి అంచనాలను తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కోవూరు మండలంలోని పాటూరు సాంఘిక సంక్షేమ వసతి గృహానికి 25.50 లక్షలు, కోవూరు బాలుర వసతి గృహానికి 12 లక్షలు, బాలికల వసతి గృహం–1కు 12.50 లక్షలు, నెంబర్–2కు 7 లక్షలు, నెంబర్3కు 5.40 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## తల్లిదండ్రులు సమావేశాలకు హాజరు కావాలి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో జరిగే ఎస్ఎంసీ కమిటీ ప్రత్యేక సమావేశాలకు సంబంధిత విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కూడా హాజరై పాఠశాల అభివృద్ధికి తమవంతుగా సూచనలు ఇవ్వాలని ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశం మందిరంలో శనివారం ఎస్ఎంసీ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు యూనిఫారంతో పంపాలన్నారు. అదేవిధంగా అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. తమ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కావేరిగుంట గిరిజనులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణి



**కావలి, జనవరి04 ప్రభాతవార్త :** సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని కావేరిగుంట గిరిజనులకు శనివారం దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణిచేశారు. సనాతన ఫౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరు నారయ ణరావు వారికి ఈ వస్తువులు అందచేశారు. ఎటువంటి ఆధారం లేకుండా పాచీపనులు, కూలిపని చేసుకుంటున్నవారికి సనాతన ఫౌండే షన్ ద్వారా చిరు సహాయం అందచేయడం జరిగిందని బొద్దుకూరు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, శ్రీచైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి సాయితేజ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**రాపూరు, జనవరి4ప్రభాతవార్త :** రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటర్ విద్యార్థులకు డోక్కా సీతమ్మ పేరిట ఏర్పాటు చేసిన మద్యాహ్న భోజన పథకాన్ని శనివారం రాపూరులో కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వెంకట నాయక్ ఆధ్వర్యాన మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు పదవ తరగతి విద్యార్థులకు మాత్రమే వున్న మద్యాహ్న భోజన పథకాన్ని రాష్ట విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సూచనలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా కళాశాల ఆధ్యాపకులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన కోరారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకువెల్లి సహకరిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు మద్యాహ్న భోజనం వడ్డించి వారితో పాటు కార్యక్రమానికి హాజరైన అతిధులందరూ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య, మండల కోఆప్షన్ సయ్యద్, మాజీ సోసైటీ ఛైర్మన్ బత్తిన శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు దందోలు బాలకృష్ణా రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యలయం సూపరిడెంట్ దామోదర్ రెడ్డి, పలువురు నాయకులు,విద్యార్థుల తల్లితండ్రులు,విద్యార్థులు పాల్గోన్నారు.

## శనివారం శీఘ్రమే మాలకొండస్వామి దర్శనం

**వలేటివారిపాలెం జనవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండకు గత శనివారాలతో పోల్చితే ఈ శనివారం భక్తులు పెద్దగా హాజరుకాలేదు.దీంతో భక్తులకు శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి దర్శనము శీఘ్రమే అందింది. స్వామివారి ఆదాయం సైతం గణనీయంగా తగ్గింది. గతంలో ప్రతిశనివారం సరాసరిన సుమారు రూ.9 నుంచి 10లక్షలు దాకా ఆదాయం వచ్చేది.ఈ సారి స్వామివారికి కేవలం రూ.6.7లక్షలే సమకూరింది.అష్టోత్తర పూజల వలన రూ.4,300లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.20,440లు, వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.19,025లు,వాహనపూజల వలన రూ.1,980లు,ప్రత్యేకదర్శనం రూ.1,22,800లు,స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.720లు,రూముల అద్దెలు రూ.20,620లు,కవర్లు అమ్మకం వలన రూ.3,900లు,అన్నదానం నిమిత్తం రూ.3,22,5882లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,41,330లు విరాళాలు 17,016లు వెరసి రూ.6,75,719లు స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## జిల్లా ఆర్గనైజింగు కార్యదర్శిగా వీరాస్వామి

**వలేటివారిపాలెం జనవరి 4 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా కమిటీలో వలేటివారిపాలెంకు చెందిన పరిటాల వీరాస్వామికి చోటుదక్కింది.ఇప్పటికే జిల్లా అధ్యక్షుడుగా కాకాణి గోవర్ధన రెడ్డి వ్యవహరిస్తుండడం గమనార్హం. ఈ నేపద్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నెల్లూరు జిల్లా కమిటీ కార్యవర్గంను ప్రకటించింది. ఇందులో వైస్ ప్రసిడెంట్లు, జనరల్ సక్రటరీలు,ట్రజరర్,ఆర్గనైజింగు సక్రటరీలు,యాక్టివ్ సక్రటరీలు,అధికారప్రతినిధులుతో జిల్లా కమి టీని ప్రకటించారు.ఇందులో మండలానికి చెందిన పరిటాల వీరాస్వామిని ఆర్గనైజింగు సెక్రటరీగా నియమించారు.ఇప్పటివరకు ఈయన మండల వైసీపీ అధ్య క్షుడుగా పనిచేస్తున్నారు.వైసీపీకి గట్టి కార్యకర్తగా, మితభాషిగా,మృదుస్వభావిగా ఈయన గుర్తింపు పొందారు.ఈ నేపద్యంలోనే ఈయనను గతంలో మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించారు.తాజాగా జిల్లా కమిటీలో స్ధానం కల్పించడంతో వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూధన్‌యాదవ్‌కు వీరాస్వామితోపాటు ఆయన బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గంధం ప్రసన్నాంజనేయులు



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త :** వైసిపి నేత, కావలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులును వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆ పార్టీ నియమించింది. గంధం ప్రసన్నాంజనేయులు 2 సార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యుడుగా 3 సార్లు, కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యుడుగా ఉన్నారు. ఇప్పటికి 73సార్లు రక్తదానం చేసి గంధం అందరి ప్రశంశలు అందుకున్నారు. రక్తదాన ఉద్యమాలకు ఆయన ప్రేరణగా నిలుస్తున్నారు. వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమింపబడడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## అన్నవరంలో మెడికల్ క్యాంపు



**జలదంకి,జనవరి4,ప్రభాతవార్త:** జలదంకి మండలం అన్నవంలో శనివారం మెడికల్ క్యాంపు నిర్వహిం చారు,మండల పరిధిలోని గట్టుపల్లి వైద్యాదికారిణి పద్మజ ఆద్వర్యంలో ఈ శిభిరం చేపట్టారు గ్రామంలో ఇటీవల విషజ్వరాలు ప్రబలాయని పలువురు మృత్యువాత పడ్డారని మండల సమావేశం సందర్భంగ ఆరోప ణలు వచ్చిన నేపద్యంలో వైద్యులు ఈచర్యలు చేపట్టారు.ఈ సందర్భంగ పారిశుద్యం పనులు, లార్వా ,ఫీవర్‌సర్వే వంటివి చేశారు. డాక్టర్ పద్మజ మాట్లాడుతు పదిమంది చనిపోయినట్లుగ రూమర్స్ వచ్చిన నేపద్యంలో మాబృందం వారి నివాసాలకు వెళ్ళి విచారించామని అయితే పదిమందిలో ఇద్దరు జీవించే వున్నారని మిగిలిన వారుకూడ ఇతర అనారోగ్య సమస్యలతో మృతిచెందారని వెల్లడించారు. అయినప్పటికి ఈ శిభిరం వారంరోజులపాటు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశావ ర్కర్లు తదితరులు పల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



**నెల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** ఎస్సీ వర్గీకరణ కులాల ఏక సభ్య కమిషన్ చైర్మన్ విశ్రాంతి ఐఏఎస్ రాజీవ్ రంజాన్ మిశ్రా ను నెల్లూరు, కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన న ప్రాంగణంలో కలిసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, టిడిపి రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, జిల్లా కమిటీలో ఉన్న మాదిగ నాయకులుతో కలిసి కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 2024 ఆగస్టు 1వ తేదీన ఎస్సీ కులాల ఏబిసిడి వర్గీకరణ వారి ఉప కులాల జనాభా దామాషా ప్రకారం ఆయా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. దానిని అమలుపరిచే భాగంలో ఆంధ్ర రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా (విశ్రాంతి ఐఏఎస్) ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగినది. ఎస్సీ కులాల వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాత్ మిశ్రాకి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా చైర్మన్‌తో మాతంగి కృష్ణ కాకి ప్రసాద్ మాట్లాడుతూ. ఎస్సీ లో ఉన్నటువంటి 59 ఉప కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ కువారపు నాగేశ్వరరావు రూరల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నందిపాటి ఇజ్రాయిల్ నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పలిగల పెంచలయ్య నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మోమిడి మురళీకృష్ణ చల్లా భాస్కరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆట,పాటలతో విధ్యను బోదించాలి



**గోనుపల్లి(రాపూరు),జనవరి4ప్రభాతవార్త :** అంగన్‌వా డీలలో చిన్నారులకు ఆట,పాటలతో విధ్యను భోదించాలని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ కోరారు. శనివారం గోనుపల్లి సెక్టార్ పరిధిలోని గోనుపల్లి గ్రామంలో సెక్టార్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ ఎడ్యుకేషన్‌లో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులకు బోమ్మలు,కధలతో వారికి పదాలు నేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె చిన్నారులకు పౌష్టికాహారాన్ని ఆందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లులు పాల్గోన్నారు.

## ఎంపీడీవో నాగమణిని కలిసిన పంచాయతీ కార్యదర్శులు



**ముత్తుకూరు, జనవరి 4, ప్రభాతవార్త :** మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు శనివారం ఎంపీడీవో నాగమణిని మర్యాద పూరకంగా కలిశారు. కలిసిన వారిలో కృష్ణపట్నం పంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు, పిడతా పోలూరు శేషగిరిరావు, పొట్టింపాడు శ్రీనివాసులు, బ్రహ్మదేవం లెనిన్, ముత్తుకూరు జగదీష్. మల్లూరు సాయి. మునునూరు వారి పాలెం హరికృష్ణ. తాళ్లపూడి తులసి, పైన పురం సుబ్బారావు, దువ్వూరివారిపాలెం విజయ్ కుమార్ ఉన్నారు.

## వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నెల్లూరు శివప్రసాద్



**ముత్తుకూరు, జనవరి 4, ప్రభాతవార్త :** మండలంలోని పైనాపురం పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు నెల్లూరు శివప్రసాద్ ను, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతనంగా కార్యవర్గ ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆశీస్సులతో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి సకారంతో జిల్లా అధికారి ప్రతినిధిగా నియమించారు. గతంలో పైన పురం పంచాయతీలో ఆయన సతీమణి సర్పంచ్‌గాను పనిచేశారు. అలాగే ఆయన జడ్పిటిసిగాను. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గాను పని చేశారు. పైన పురం పంచాయతీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు ఈ పదవి అవకాశ కల్పించిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి అలాగే మెట్టా విష్ణువర్ధన్ రెడ్డికి పట్టపు రఘు ఎంపీటీసీ శివతో పాటు వైసీపీ నాయకులు ఆయను అభినందించారు.

## మంత్రి ఆనం సహకారంతో సిమెంట్‌రోడ్డు అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అధ్యక్షులు సూరా



**సంగం జనవరి 4 ప్రభాతవార్త** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు టిడిపి నాయకులు,అన్నారెడ్డిపాళెం నీటి సంఘం అధ్యక్షలు సూరా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సిమెంట్‌రోడ్డుకి 10 లక్షలు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిడిపినాయ కులున్నారు.

## చంద్రన్న పాలనలో విద్యా రంగానికి పెద్ద పీట - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి జనవరి 4 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ పాలనలో ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీటవేసిందని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా కొనియాడారు.స్థానిక డిఎల్ఎన్ఆర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మద్యహ్నా బోజనం పథకం



ప్రారంబోత్సవం కార్యక్రమాన్ని ప్రా రంభించిన సందర్భంగా ఆమె మా ట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి ఆశీస్సు లతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాన్ని ప్రారంభించిన ఆమె విద్యార్ధులకు ప్రత్యేకంగా బోజ నం వడ్డించారు. ఈపథకానికి డొక్కా సీతమ్మ లాంటి పుణ్యాత్మురాలి పేరు పట్ట డం అభినందనీయమని అన్నా రు.ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం టిడిపి అధ్యక్షులు ఎంవి శేషయ్య, జ నసేన పార్టీ అధ్యక్షులు మాదవ్,టిడిపినాయకులు హరినాద్, రేబాల శ్రీకాం త్‌రెడ్డి, ఎంఇఓ దిలీప్‌కుమార్, ప్రిన్సి ఫల్ రాఘవయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.భాగంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాను ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## మహిళ దారుణ అత్యాచార హత్యోదంతంలో నిందుతుడు అరెస్ట్ : కావలి డీఎస్పీ పి.శ్రీధర్



**కావలి, జనవరి 4 ప్రభాతవార్త** కావలి పట్టణం మహేంద్ర లేఔట్‌లో అత్యాచారానికి గురై హత్యగావింపబడిన మహిళ సంఘటనలో నిందుతుడిని అరెస్ట్ చేసినట్లు కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. శనివారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీధర్ మహిళ అత్యాచార హత్యోదంతంపై వివరాలు వెల్లడించారు. కావలి మహేంద్ర లేఔట్ సమీపంలో అర్పిత బిస్వాస్ మృతదేహాన్ని జన వరి 1వ తేదీ పంటకాలువలో గుర్తించడం జరిగిందన్నారు. సంఘటన ప్రదేశానికి కావలి వన్‌టౌన్ సిఐ ఎండి.ఫిరోజ్ పోలీసు సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదుచేశారన్నారు. మృతురాలి భర్త శ్రీకాంత్ బిస్వాస్ ఫిర్యాదును పుస్కరించుకుని హత్యచేసిన నిందుతుడిపై నిఘావేశారన్నారు. శ్రీకాంత్ బిస్వాస్ ఇంటిలో నివసించే సహాయకుడు నయన్ బిస్వాస్ గతంలో మృతురాలితో అసభ్యంగా ప్రవర్తించాడన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రినుండి నయన్ బిస్వాస్ అదృశ్యమవడంతో అతనిపై అనుమానం పెరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా నిందుతుడు నయన్ బిస్వాస్‌ను 3వ తేదీ మధ్యాహ్నం కావలి రైల్వే అండర్‌బ్రిడ్జి కింద అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ముద్దాయి నేరాన్ని అంగీక రించడాని డీఎస్పీ తెలిపారు. ముద్దాయి నయన్ బిస్వాస్ తన దురాలోచనతో మృతురాలిని శారీరకంగా అనుభవించాలనే ఉద్దేశంతో జనవరి 1వ తేదీ తెల్లవారు జామున 3.30 గంటలకు ఇంట్లో నిద్రిస్తున్న ఆమెపై అఘాయిత్యానికి పాల్పడడానికి ప్రయత్నించాడన్నారు. మృతురాలు కేకలువేయడానికి ప్రయత్నించగా అప్పటికే సిద్దంగా ఉంచుకున్న ఇనుప పైప్‌తో ఆమె తలపై పలుమార్లు దాడిచేసి హత్యచేశాడన్నారు. అనంతరం మృతదేహాన్ని ఈడ్చుకుంటూ సుమారు వందడుగుల దూరంలో ఉన్న ఖాళీస్థలంలోకి తీసుకెళ్లాడన్నారు. మృతురాలి శవంపై ముద్దాయి తనయొక్క లైంగికవాంఛను తీర్చుకుని అనంతరం పక్కనే ఉన్న పంటకాలువలో పడేసి సాక్ష్యాలను రూపుమాపడానికి ప్రయత్నించాడన్నారు. నిందుతుడినుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైప్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాలమేరకు డీఎస్పీ పి.శ్రీధర్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎండి.ఫిరోజ్ ఈ కేసును ఛేదించారు. భౌతిక, సాంకేతిక ఆధారాలను సేకరించి కేసును నిశితంగా దర్యాప్తుచేసి నిందుతుడిని గుర్తించి కోర్టుకు హాజరుపర్చడం జరిగిందన్నారు. ఈ విధమైన ఘటనలను అరికట్టడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీధర్ కోరారు. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులను గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమేరాలను విధిగా ఏర్పాటుచేసుకోవాలని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ ఎండి.ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఇంటర్‌నేషనల్ కరాటే మాస్టర్‌ను అభినందించిన చైర్‌పర్సన్



**బుచ్చి జనవరి 4 ప్రభాతవార్త** మార్షల్ ఆర్ట్స్ అరుదైన రికార్డు సాదించి అంత ర్జాతీయ అవార్డు అందుకున్న కరాటే మాష్టర్ ఇబ్రహీంను బుచ్చి పట్టణ చైర్‌ప ర్సన్ మోర్ల సుప్రజ మురళీ అబినందించారు. ఎల్బోస్ట్రైక్స్ ఇన్ త్రీ మినిట్స్ కేటగిరిలో ఎల్బో ప్యాడ్‌మీద 3 నిమిషాలలో 677 స్ట్రైక్స్ చేసిన ఇబ్రహీంను ప్రశంసించారు. ఎల్బోస్ట్రైకింగ్ అద్భుత ప్రతభ సాధించిన ఇబ్రహీం భారత్ టాలెంట్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం అభినందనీయమని అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం నగరానికి చెం దిన వ్యక్తికి మార్షల్ ఆర్ట్స్‌లో అరుదైన ఘనత సాధించిన ఇబ్రహీం భవిష్యత్తులో మరెన్ని రికార్డులు సాధించాలని ఆమె కాంక్షించారు.

## వైసీపీ జిల్లా కార్యదర్శిగా దొడ్డంరెడ్డి



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త** : కోవూరుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు , మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డిని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైసీపీ కేంద్ర కార్యా లయం నియమించింది. ఈ మేరకు ఆయనను వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందించారు.

## ముక్కోటి ఏకాదశి విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజు :ఎమ్మెల్యే



**కావలి, జనవరి4 ప్రభాతవార్త** ముక్కోటి ఏకాదశి పర్వదినం విష్ణుమూర్తికి ప్రీతికరమైనరోజు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ బృదావనం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవ స్థానంలో ముక్కోటి ఏకాదశి వేడుకల పోస్టర్‌ను శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి 10వ తేదీ శుక్రవారం ముక్కోటి ఏకాదశి ఎంతో పర్వదినం అన్నారు. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన రోజు అన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున ఉపవాసం చేస్తూ ఉత్తరద్వారం ద్వారా వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవడం జరుగుతుందన్నారు. బృందావనం కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. కార్యక్రమాలు కూడా విశేషంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ముక్కోటిరోజున స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఎమ్మెల్యే దగుమాటి కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వ్యవస్థాపక అద్యక్షుడు, కొండబిట్రగుంట దేవస్థానం మాజీ ఛైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు రాజారమణయ్య, కార్యదర్శి గాదంశెట్టి వెంకటేశ్వర్లు (జివి), ఆలయ కమిటి బాద్యులు బచ్చు వీరాస్వామి, ఏడుకొండలు, మోడల్‌స్టోర్స్ నరసింహారావు, అమరా నాగేశ్వరరావు, న్యాయమూర్తి శ్రీనివాసులు, నల్లూరు రోశయ్య, గాదంశెట్టి వేణు, పెద్దిశెట్టి, రాజా, పచ్చిపులుసు వెంకన్న, కాలనీ యూత్, పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు బుర్లా శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి



**నెల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త-వైద్యం** శీతాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని లేదంటే పలు అనారోగ్య సమస్యల భారిన పడాల్సి వస్తుందని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్టు డాక్టర్ కే.పెంచలప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని ఆసుపత్రిలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చలి కాలంలో జలుబు,దగ్గుతో పాటు వైరల్ ఫీవర్లకు గురి అవుతున్నారన్నారు. అందువల్ల ఇంటిలో కిటికీలు మూసేసి ఉష్ణోగ్రతలు పొడిగా ఉండేలా చూసుకోవాలన్నారు. వాతావరణానికి తగిన విధంగా బయటకు వెళ్లేట ప్పుడు ఉన్ని దుస్తులు ధరించడంమంచిదన్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే ముకీ క్యాపు వేసుకోవడం మంచిదన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా పోషకాలను బ్యాలెన్స్‌చేసుకుని వ్యాధులు రాకుండాచూసుకోవచ్చన్నారు. డ్రైఫ్రూట్స్, వెజిటెబుల్స్, పండ్లు ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. దాహం లేదనుకోకుండా శరీ రానికి సరిపడా నీరు, ద్రవ పదార్థాలు తీసుకోవడం ద్వారా శరీరం డీ హైడ్రే షన్‌కు గురి కాకుండా చూసుకోవాలన్నారు. తినే ముం దు చేతులు పరిశుభ్రంగా కడగాలన్నారు. ఇండోర్లోనే వ్యాయాయాలు చేయాల న్నారు. సైకిల్, బైక్ నడిపేటప్పుడు మంచుకు జారిపడే అవకాశంఉందన్నారు. అందువల్ల బ్రిస్ట్, ఎల్బో మోకాలు కవచం ధరించడం హెల్మెట్ పెట్టుకోవడం మంచిదన్నారు.

## వైసిపి జిల్లా కమిటీలో ఆత్మకూరుకు ఆరు కీలకపదవులు



**ఆత్మకూరు, జనవరి4,ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా కమిటీలో ఆత్మకూరు నియోజకవర్గానికి ఆరు కీలకమైన పదవులు లభించాయి. ఈమేరకు కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 5మండలాలు, ఆత్మకూరు పట్టణంతో పాటు ఆరు పదవులకు సమర్ధులైన నేతలను నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, జిల్లా వైసిపి అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ద్వారా తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయానికి సిఫార్స్ చేశారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య యాదవ్‌ను వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపికచేశారు. సంగం మండలం తలుపూరు పా డుకు చెందిన మైనార్టీ నాయకుడు ఎస్.కె.కరిముల్లాను జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా నియమించారు. చేజర్ల మండల పరిషత్ ఉప మండలాధ్యక్షుడు, నాగవెలటూరు వైసిపి నాయకుడు వేలూరు తిరుపతినాయుడును జిల్లా ఆర్గ నైజింగ్ సెక్రటరీగాను , ఆత్మకూరు రూరల్ జెసిఎస్ కన్వీనర్ , కరటంపాడు వైసిపి సీనియర్ నాయకుడు వల్లభనేని రాజేంద్రనాయుడును ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నిర్వహించారు. అనంతసాగరం మండల కేంద్రానికి చెందిన వైసిపి నాయకులు బట్రెడ్డిజనార్ధన్‌రెడ్డి , మర్రిపాడు మండలం డిసిపల్లికి చెందిన చిట్టెం శ్రీనివాసులును వైసిపి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ ఆరుమందిని వివిధ పదవులకు ఎంపిక చేసిన రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి , జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**చిత్త శుద్ధితో పనిచేస్తాం** నెల్లూరు వైసిపి ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సి పటిష్టతకు చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య యాదవ్ పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డికి, మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట జనవరి 4 ప్రభాతవార్త:**బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని ఉద్దేశంతో ప్రభుత్వం డ్రాప్ ఔట్స్ లేకుండా వారిని ప్రోత్సహించి పౌష్టికాహార అందించి పాఠశాల,కళాశాలలకు వెళ్లి చదువుకునేలా డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని ప్రారంభించిందన్నారు గత ప్రభుత్వం టిడిపి హయాంలో కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుంటే నిలిపి వేసిందని దానిని మరల కూటమి ప్రభుత్వం పునరుద్ధరించి అన్నదాత అయిన డొక్కా సీతమ్మ పేరును పెట్టడం ఎంతైనా అభినందనీయమన్నారు గ్రామాల్లో ఉదయాన్నే తల్లిదండ్రులు పనులకు వెళ్తారని కళాశాల విద్యార్థులకు ఆహారాన్ని కూడా సకాలంలో అందించలేకపోతున్నారని దీన్ని గుర్తించి ఈ కార్యక్రమాన్ని కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు కళాశాల విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి వారి గురువులకు కళాశాలకు మంచికి పేరు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు కళాశాల విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసారు.. ఈకార్యక్రమంలో ఎంఈఓ జయమ్మ, మండల టిడిపి కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేయాలి :ఎమ్మెల్యే



**జలదంకి,జనవరి4,ప్రభాతవార్త:** ప్రజా అవసరాలను తెలుసుకొని మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నాయకులు,అధికారులు కలసికట్టుగా పనిచేసి ఇది ప్రజాప్రభుత్వమని నిరూపించాలని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పిలుపునిచ్చాడు.జలదంకి మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశపుహాలులో నిర్వహించారు.ఈసమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే అభివృద్ధి,ప్రజలతో మమేకమై స్వేచ్ఛగ ఎలాప నిచేయాలో కూలంకుషంగా వివరించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వివిద పనులపై వచ్చే ప్రజలపట్ల ఆప్యాయతతో వారిచెప్పే సమస్యలను సావదానంగవిని తృప్తికర సమాదానమిచ్చి పంపాలని క్లీయర్‌గ తెలియజేశాడు.అర్జీదారుల్ని ఎపుడైతే మనం గౌరవిస్తామో వారికి మనపై నమ్మకం ఏర్పడి పలాన అధికారివద్దకు వెళితేఎంత అప్యాయత కనపరచాడని పదుగురికి చెప్పుకునే విదంగ వుండాలన్నారు.కమాన్ ఇక్కడ పార్టీలుకాదు అసలు వాటితో సంబందమే ఉండకూడదు పరిష్కారమే ముఖ్యమని స్పష్టంగ అన్నిశాఖల అదికారులకు, నేతలకు విశదీకరించి తన ద్దేశ్యాన్ని ఎమ్మెల్యే కుండబద్దలు కొట్టారు.ఇక నియోజకవర్గంలో ప్రతి ఇంటికి త్రాగు నీరందించే దిశగ కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఆర్ఒప్లాంటులు తాత్కాలికమని రాబోయే కాలంలో ప్లాంట్లతో పనిలేకుండ నీరందిస్తామని చెప్పారు.ఇక సాగునీటి విషయంలో కూడ ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళతామని తద్వార రైతాంగానికి ఆకడగండ్లు తలెత్తకుండ చర్యలు చేపడతామని హర్షధ్వానాలమద్య ప్రకటించారు.గ్రామాలలో పారిశుద్యం,డ్రైనేజి సమస్యలపై దృష్టిసారించి పల్లెలు స్వశ్ఛంగ కనిపించేల చేస్తామన్నారు.ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో అన్నిశాఖల అధికారులతో పాటు కూటమినేతలు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,ఎంపిడిఓ బ్రహ్మయ్య ,మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,తదితర లు పాల్గొన్నా రు.ఈ సందర్భంగ పంచాయతి కార్యదర్శులు,ఎంపిటిసిలు ఎంఎల్ఎ కాకర్లను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేనా..



**కోవూరు, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రభుత్వం జనవరి 4వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు ఈ భోజనానికి సంబంధించి మెనూ కూడా విడుదల చేసింది. కళాశాలలో పెట్టే ఈ భోజన పథకాన్ని కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు కూడా ఏర్పాటు చేశారు. వాస్తవంగా ఈ ప్రారంభం కార్యక్రమానికి కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన, బీజేపీ నాయకులను, పంచాయతీ సర్పంచ్‌లను అధికారులును , ఇతర ప్రజాప్రతినిధులను గౌరవంగా పిలవాల్సి న పరిస్థితి ఉంది. అయితే కోవూరు మండలంలోని కోవూరు టీఎన్‌సీ కళాశాల, ఇనమడుగు జూనియర్ కళాశాలలో మాత్రం కేవలం టీడీపీ నాయకులు మాత్రమే హాజరై ఈ కార్యక్రమాన్ని మమ అని నిర్వహించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పాటు చేసే ఈ పథకాల ప్రారంభం కార్యక్రమానికి తప్పనిసరిగా కూటమిలో ఉన్న ఇరు పార్టీల నేతలను కూడా హాజరయ్యేలా చూడాలని స్పష్టంగా చెబుతున్నా కోవూరు మండలంలో మాత్రం ఆ పరిస్థితి కానరావడంలేదు. దీంతో జనసేన, బీజేపీకి చెందిన నాయకులు లోలోపల కుమిలిపోతున్నారు. కేవలం ఎమ్మెల్యే వచ్చే కార్యక్రమానికి మాత్రం తమకు తప్పకుండా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి తమకు సమాచారం వస్తుందని మిగతా ఏ కార్యక్రమాలకు కూడా తమకు సమాచారం రావడంలేదని వారు లోలోపల ఆవేదన చెందుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీతో పాటు జనసేన, బీజేపీ నాయకులు కూడా విశేషంగా కృషి చేశారు. ప్రధానంగా జనసేన పార్టీలోని యువత ఎమ్మెల్యే గెలుపు కోసం క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ విధంగా చేసిన తమకు కనీసం ఈ ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవానికి ఎటువంటి ఆహ్వానం లేదని, దీనిపై తమ పార్టీ కార్యాలయంకు కూడా దీని మీద సమాచారం ఇస్తామని జనసేన నాయకులు పేర్కొంటున్నారు. తమ పార్టీ అధినేత లేకపోతే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందా అని వారు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం మాత్రం జనసేనకు, బీజేపీకి సముచిత గౌరవం ఇస్తున్నా క్రింది స్థాయిలో మాత్రం ఆశించిన మేర లేదని ఇరు పార్టీ నాయకులు వాపోతున్నారు. ఈ విషయం చిలికి చిలికి పెద్దది కాకముందే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

– కానరాని మెనూ.. కోవూరు మండలంలోని రెండు జూనియర్ కళాశాలల్లో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అయితే వాస్తవంగా శనివారం మెనూలో అన్నం, రసం, పొంగల్, వెజ్ కర్రీ అందించాల్సి ఉండగా.. రసం మాత్రం కానరాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత ఇంటర్మీడియట్ అధికారులు అన్ని కళాశాలల్లో మెనూ ప్రకారం భోజన పథకాన్ని అందించేలా చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనకరంగా మధ్యాహ్న భోజన పథకం



**నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-విద్య** రా ష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం(డొక్కాసీతమమ్మ భోజన పథకం) ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నగరపాలక సంస్థ మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో డొక్కాసీతమ్మ మధ్యాహ్న బోజన పదకం ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ పదకాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కడుపునిండా తిని, శ్రద్ధగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఇటువంటి మంచి పథకాన్ని అమలు చేసేని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబాధ్యక్షులు,కళాశాల ప్రిన్సిపాల్, ఆర్ఐఓ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు మాట్లాడుతు ప్రభుత్వ విదా ్యసంస్థల్లో చదివే విద్యార్థులకు అన్నీ రకాల వసతులు కల్పించటం జరుగుతుంద న్నారు. ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు, చదువుతోపాటూ ప్రసుతం మధ్యాహ్న బోజనాన్నికూడా అందించటం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కలి ్ప స్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాదించేం దుకు కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. తోలుత కళాశాలలో నిర్వహిస్తున్న సిఈటి కోరు ్ప విద్యార్థులు ఏర్పాటుచేసిన వస్తు ప్రదర్శనను మాజీ మేయర్ ప్రారంబించి తిలకించారు. విద్యార్థులకు భోజనాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమణరావు, మూలాపేట ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు పార్ధసారధి, ఇస్కాన్ ప్రతినిధులు లెక్చరర్స్ వెంకటేశ్వర్లు, కొండయ్య, చంద్రకళ, కరుణకుమారి, శ్రీదేవి, ప్రసన్న, భారతి,

## సేవారంగంలో నైపుణ్యాభివృద్ధితో ఆర్థికంగా ఎదగండి అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 4, ప్రభాతవార్త:** సేవారంగంలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని ఉపాధి అవకాశాలను పెంచుకుంటూ ఆర్థికంగా ఎదగాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ నందన్ ఔత్సాహిక వృత్తిదారులకు సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా "సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్ 1" ను శనివారం కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. వృత్తిదారుల రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమంలో అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్రంగి సేవలు, ప్లంబింగ్ సేవలు, కార్పెంటర్ సేవలు, గృహోపకరణాల రిపేరింగ్ సేవలు, బ్యూటీషియన్ సేవలు తదితర వృత్తులలో ఉన్న వారికి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా సేవలను అందించనున్నామని తెలిపారు. వృత్తులలో ఉన్నవారికి మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు హౌస్ ట్రయాంగిల్ యాప్ నిర్వహణను నేర్పించి ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృత్తిదారుల నమోదు కార్యక్రమాన్ని 7వ తేదీ వరకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నామని, ఔత్సాహిక వృత్తిదారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.మెప్మా ద్వారా వృత్తిదారుల జీవన ఉపాధిని మెరుగుపరచి వారి ఆర్థిక స్థితిని మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం టీ.పి.ఆర్.ఓ. బాలకృష్ణ,టీ.ఈ. లు అంకయ్య, కాంతయ్య, సి.ఎం.ఎం లు కవిత, జరీనా, సిఓ లు, ఆర్. పి లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో హాజరు తనిఖీ చేసిన హెల్త్ ఆఫీసర్ చైతన్య



నెల్లూరు కార్పొరేషన్,జనవరి 4,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య 28/2, 28/3 వార్డు సచివాలయాలను శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, స్థానిక కార్పొరేటర్‌లతో కలిసి శనివారం సందర్శించారు. సచివాలయాలలోని హాజరు రిజిస్టర్ ను లను తనిఖీ చేశారు. సచివాలయాల పరిధిలో వ్యర్థాలను ఇంటింటి నుంచి సేకరించేందుకు మరో వాహనం కావాలని, డివిజన్ పరిధిలో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. త్వరతగతిన సమస్యల్ని పరిష్కరిస్తామని ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు 28 డివిజన్ పరిధిలోని పాడుబడిన ప్రభుత్వ క్వార్టర్స్ దగ్గర ఫ్లోర్ పాయింట్‌గా ఏర్పడిందని అన్నివిభాగాల సమన్వయంతో సమస్యను పరిష్కరిస్తామని డాక్టర్ తెలియజేశారు.

## హౌస్ హోల్డ్ డేటా లో ప్రతిఒక్క ఉద్యోగి నమోదు కావాలి అదనపు కమిషనర్ నందన్

**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో నివసించే పౌరులందరూ ఖచ్చితంగా హౌస్ హోల్డ్ డేటాబేస్ లో నమోదయి ఉండాలని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్పొరేషన్ పరిధిలోని పలు శాఖల ఉన్నతాధికారులు ఇప్పటికీ హౌస్ హోల్డ్ డేటాబేస్ లో పేర్లను నమోదు చేసుకోలేదన్న వివరాలు ప్రభుత్వం నుంచి వచ్చాయి అని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు, అధికారులు, ప్రభుత్వవిద్యోగులు వారి కుటుంబ సభ్యుల వివరాలను కింది లింకు ద్వారా స్వయంగా లేదా సమీప సచివాలయం ద్వారా గాని హౌస్ హోల్డ్ డేటాబేస్ లో 06-01-2025 తేదీ లోపల నమోదు చేసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు

## కృష్ణచైతన్య విద్యాసంస్థల్లో మోగా రక్తదానశిబిరం



నెల్లూరు,జనవరి4 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో శనివారం కళాశాల ప్రాంగణంలో మోగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విద్యా సంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి,పి.చంద్రశేఖర్‌రెడ్డి, పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు పా ల్గొని శిబిరాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఏటా అకడమిక్ ప్రోగ్రామ్‌లో భాగంగా రెండుసార్లు తమ విద్యార్థులు రక్త దాన శిబిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఏడాదిలో ఈ శిబిరం నిర్వహణ రెండవ సారి అని తెలిపారు. తమ విద్యార్థులు చదువుతోపాటూ ,సామాజిక,సేవా కార్యక్రమాల నిర్వహనలో సైతం ముందు వరుసలో ఉంటా రన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న తరుణంలో అటువంటి వారికి సరైన సమయంలో రక్తం అందక మృతి చెందుతున్నారన్నారు. రక్తదానం చేయటం అంటే ఆపదలో ఉన్న మరో ముగ్గురుకి ప్రాణదానం చేయటమనేనని ,అందరూ విధిగా రక్తదాతలుగా మారాలన్నారు. అనంతరం విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని 200 యూనిట్లను అందజేయటం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ బి.సుధారాణి, సి.రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.నాగయ్య, అద్యాప కులు, అద్యాపకేతర సిబ్బంది, ఈఎంఈ యూనిట్ సభ్యులు, ఎన్ఎస్ఎస్ యూ నిట్ సభ్యులు, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిసిన కొండ వెంకయ్య

**నెల్లూరు, జనవరి 4, ప్రభాతవార్త- కలెక్టరేట్** శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాను ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండ వెంకయ్య కలిసి, ఎస్సీ రిజర్వేషన్ వలన ఉపకులాల వారీగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, సాంఘిక, సంక్షేమ, రాజకీయంగా ఎస్సీలకు, అవకాశాలు కల్పించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ఫలాలు ఉప కులాల వారందరికీ సమానస్థాయిలో అందాలని, ఎస్సి కులాలకు ఎస్సి రిజర్వేషన్ జరిగితేనే ఎస్సి ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు సమానంగా అందుతాయని, అప్పుడే అంబేద్కర్ చెప్పిన విద్య, ఉద్యోగ, వైద్య, సంక్షేమ పథకాలు, సామజిక అభివృద్ధి సామజిక న్యాయం సాధ్యం అవుతుంది అని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండ వెంకయ్య తెలియజేసారు. ఈ సందర్భంగా అయన నెల్లూరు జిల్లా కు